వర్గీకరణ పరీక్ష (Classification Test)

కుటుంబం గురించి కొంత అవగాహన కలిగి ఉండాలి. ఒకే జాతి లేదా లక్షణాలు కలిగిన కొన్ని అంశాల సముదాయమే కుటుంబం. ప్రపంచ వ్యాప్తంగా అనంతమైన కుటుంబాలు ఉన్నాయి. తల్లి, తండ్రి, వారి పిల్లలు ఒక కుటుంబం. హైదరాబాద్ వాసులు, ఆడవారు, మగవారు, ఉపాధ్యాయులు, డాక్టర్లు, సహజసంఖ్యలు, సరిసంఖ్యలు, బేసిసంఖ్యలు, 4 గుణిజాలు, 36 కారణాంకాలు ఇలా చెపుతూపోతే అనంతమైన కుటుంబాలు ఉన్నాయి. ప్రశ్నలో ఇచ్చిన నాలుగు ఆప్షన్‌లలో ఏది మిగతా వాటికి వేరుగా ఉందో కనుక్కోవాలి.

కొన్ని ఉదాహరణలు

కింద ఇచ్చిన నాలుగు ఐచ్ఛికాలలో మిగతా మూడిం టికన్నా వేరుగా ఉన్న దానిని గుర్తించండి.

1. ఎ) సెం.మీ బి) మీటరు
   సి) కిలోమీటరు డి) నాటికల్ మైలు

సమాధానం (డి)

పై నాలుగు కూడా దూరాన్ని కొలిచే ప్రమాణాలు కానీ ఎ, బి, సిలు భూమిపై దూరాన్ని కొలిచే ప్రమాణాలు (డి) నాటికల్ మైలు మాత్రం సముద్రంపై దూరం కొలవడానికి ప్రమాణం.

2. ఎ) స్త్రీ బి) బాలుడు సి) శిశువు డి) బాలిక

సమాధానం (సి)

శిశువు మినహా మిగతా మూడు పదాల లింగం చెప్పగలం.

3. ఎ) త్రిభుజం బి) చతురస్రం సి) వృత్తం డి) దీర్ఘచతురస్రం

సమాధానం (సి)

వృత్తం మినహా మిగతా మూడింటికీ కొన్ని భుజాలు ఉంటాయి.

4. ఎ) గోదావరి బి) గంగా
   సి) బ్రహ్మపుత్ర డి) సింధు

సమాధానం (ఎ)

గోదావరి మినహా మిగతా నదులు హిమానీ నదులు. గోదావరి మాత్రం ద్వీపకల్ప నది. **హిమానీ నదులు** : గంగా, సింధు, బ్రహ్మపుత్ర, యమున, గండక్, కోసి, చంబల్, సోన్.

ద్వీపకల్ప నదులు : మహానది, గోదావరి, కృష్ణ, తుంగభద్ర, కావేరి, పెన్నా, నాగావళి, మంజీర, ప్రాణహిత, డిండి, మూసీ.

5. ఎ) గంగా బి) గోదావరి సి) సింధు డి) మహానదిఇ) నర్మద

సమాధానం (ఇ)

నర్మద మినహా మిగతావన్నీ తూర్పువైపు ప్రవహించే నదులు. నర్మద మాత్రం పడమర వైపు ప్రవహించే నది.

పడమర వైపు ప్రవహించే నదులు : నర్మద, తపతి, సబర్మతి, మహి, మందావి, జూవారి, సారావతి, నీరావతి, పెరియార్, పంబా.

6. ఎ) గిర్ బి) సింధ్‌సి) మేవత్

డి) ముర్రా ఇ) ఒంగోలు

సమాధానం (డి)

ముర్రా మినహా మిగతావన్నీ ఆవు జాతులు. ముర్రా మాత్రం గేదె జాతి.

7. ఎ) గ్రాము బి) లీటరు సి) క్వింటాల్ డి) టన్ను ఇ) కిలోగ్రాం

సమాధానం (బి)

8. ఎ) ఇనుము బి) రాగిసి) వెండి

డి) జింక్ ఇ) పాదరసం

సమాధానం (ఇ)

పాదరసం మినహా మిగతావన్నీ ఘన లోహాలు. పాదరసం మాత్రం ద్రవరూప లోహం.

9. ఎ) అసోమ్ బి) అరుణాచల్ ప్రదేశ్ సి) నాగాలాండ్ డి) సిక్కిం

ఇ) మణిపూర్

సమాధానం (డి)

సిక్కిం మినహా మిగతావన్నీ సెవెన్ సిస్టర్స్ రాష్ట్రాలలో భాగం.

10. ఎ) శ్రీకాకుళం బి) నల్గొండ సి) మెదక్ డి) కడప

ఇ) గుంటూరు

సమాధానం (సి)

మెదక్ మినహా మిగతా జిల్లాల హెడ్ క్వార్టర్లు అదే పట్టణంలో ఉన్నాయి. మెదక్ హెడ్ క్వార్టర్ సంగారెడ్డి.

ఈ అంశంపై గతంలో వచ్చిన ప్రశ్నలు

1. ఎ) ఆరావళి కొండలు బి) శివాలిక్ కొండలు

సి) మోలె కొండలు డి) సాత్పూరాకొండలు ఇ) నీలగిరి కొండలు

సమాధానం (సి)

మోలె కొండలు మినహా మిగతావన్నీ భారత దేశంలో ఉన్నాయి.

2. ఎ) కింద బి) దగ్గర సి) పక్కన డి) పైన ఇ) ఎక్కడ

సమాధానం (ఇ)

'ఎక్కడ' మినహా మిగతావన్నీ 'ఎక్కడ' అనే ప్రశ్నకు సమాధానాలు.

3. ఎ) క్యారెట్ బి) ఆలుగడ్డ సి) అల్లం డి) క్యాబేజీ ఇ) బీట్‌రూట్

సమాధానం (డి)

క్యాబేజీ మినహా మిగతావన్నీ భూమి లోపల పెరిగేవి.

4. ఎ) క్యాలెండర్ బి) సంవత్సరం సి) నెల డి) వారం ఇ) రోజు

సమాధానం (ఎ)

క్యాలెండర్ మినహా మిగతావన్నీ క్యాలెండర్‌లో భాగాలు

5. ఎ) అమ్మ బి) స్నేహితుడు సి) సోదరి డి) నాన్న ఇ) సోదరుడు

సమాధానం (బి)

స్నేహితుడు మినహా మిగతా వారందరూ ఒకే కుటుంబానికి చెందినవారు.

6. ఎ) పాఠకుడు బి) రచయిత సి) ప్రింటర్ డి) పబ్లిషర్ ఇ) రిపోర్టర్

సమాధానం (ఎ)

పాఠకుడు మినహా మిగతావారందరూ ఒక జర్నల్ లేదా పత్రిక బయటకు రావడానికి వివిధ స్థాయిల్లో పని చేసేవారు

7. ఎ) బేరిపండు బి) క్యారెట్ సి) జామ
డి) టమాట ఇ) వంకాయ

సమాధానం (ఇ)

వంకాయ మినహా మిగతా వాటిని నేరుగా తినవచ్చు. వంకాయను వండిన తర్వాతనే తిన గలం.

8. ఎ) టేబుల్ బి) బీరువా సి) కుర్చీ డి) సోఫా ఇ) పేపర్ వెయిట్

సమాధానం (ఇ)

పేపర్ వెయిట్ మినహా మిగతావన్నీ గృహోపక రణాలు

9. ఎ) తాబేలు బి) బాతు సి) పాము
డి)తిమింగలం ఇ) కాకి

సమాధానం (డి)

తిమింగలం మినహా మిగతావన్నీ గుడ్లను పెడ తాయి.

10. ఎ) ఎక్స్‌రే బి) టెలిఫోన్ సి) రేడియో డి) కంప్యూటర్ ఇ) టెలివిజన్

సమాధానం (ఎ)

ఎక్స్‌రే మినహా మిగతావన్నీ ఎలక్ట్రానిక్ మీడియాకు చెందినవి.